**<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ),</u>**

**<u>కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,</u>**

**<u>అమరావతి- 522237.</u>**

**ప్రచురణార్థము**

**తేదీ: 20.12.2025**

**<u>అమరావతిలోని ఏపి సిఆర్డిఏ కార్యాలయంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు</u>**

ప్రజారాజధాని అమరావతి- రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయంలో శనివారం అధికారులు, సిబ్బంది ఆనందోత్సాహాల మధ్య సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఏ. భార్గవతేజ ఐ.ఏ.ఎస్. గారు, ఆఫీస్ మేనేజ్మెంట్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు గారు, APCRDA, పీజీఎంసీ(PgMC)లోని పలు విభాగాల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ కరోల్స్, కేక్ కటింగ్, క్రిస్మస్ పాటల ఆలాపన నిర్వహించిన అనంతరం అడిషనల్ కమిషనర్ గారు, ఆఫీస్ మేనేజ్మెంట్ డైరెక్టర్ గారు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్(FAC) బి.సురేష్ కుమార్ గారు, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ డైరెక్టర్(FAC) వి.సునీత గారు, సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ వెలుగోటి రాములు గారు, స్ట్రాటజి విభాగ డైరెక్టర్ అడుసుమిల్లి ఉమ, డిప్యూటీ డైరెక్టర్ ధనుంజయ జోషి, DP విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ కె.దివ్యలత, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే(LA) ఎస్. రవీంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్స్ విభాగ డిప్యూటీ డైరెక్టర్ ఎం.సిద్దార్థ వర్మ, ల్యాండ్స్కేప్ & ఎన్విరాన్మెంట్ విభాగ డిప్యూటీ డైరెక్టర్ బి.జాన్ బెన్నీ, PgMC నుంచి మోహనరావు.. కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా నిర్వహించిన పలు కార్యక్రమాలకు సంబంధించి బహుమతులు అందజేశారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపి సిఆర్డిఏ.**


APCRDA






Merry Christmas